తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP



## తాటాకు చప్పళ్లకు కాంగ్రెస్ భయపడదు

### కేటీఆర్‌కు కెకె మహేందర్ సవాల్

హైదరాబాద్,ఏప్రిల్2:
పదేళ్లు రాజకీయ దురహంకారనీతో, కుటిల బుద్ధితో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పాలించారని కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత నెల రోజుల నుంచి ఫోన్ ట్యాపింగ్ అంశం తెర మీద నడుస్తోంద న్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రాజ్యాంగ విలువలను, పౌర హక్కులను తూట్లు పొడిచి తన ఇష్టానుసారంగా కల్వకుంట్ల కుటుంబం పాలించాలని అనుకున్నదని మండిపడ్డారు. నాటి నుంచి నేటి వరకు న్యాయ ప్రకారంగా కాంగ్రెస్ ముందుకు సాగుతున్నదని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ డిఫమేశన్ ఫిర్యాదుకు ఎవరు భయపడరని అన్నారు. తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ బయపడదన్నారు. కేటీఆర్ ఏ నోటీసులిచ్చిన సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. పరువున్నోడు పరువు గురించి మాట్లాడాలన్నారు. ఆయన వల్ల పరువంతా బజారులో పడిందని చెప్పారు. కేటీఆర్ ముందు నీకు పరువుందా. అనేది చూసుకోవాలన్నారు. దొంగే దొంగ అన్నట్టుగా పిచ్చి ముదిరి పాకాన పడినట్టుగా బీజేపీ నేతల తీరు ఉందని కేకే మహేందర్ రెడ్డి అన్నారు.



## రైతులకు 45 రోజులుగా పాలబిల్లులు పెండింగ్

### వెంటనే విడుదలచేయాలని హరీష్‌రావు డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్2:
రాష్ట్ర వ్యాప్తంగా పాడిరైతులకు పాల బకాయలు ఉ÷-నాయని, వాటిని వెంటనే చెల్లించాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. 2 లక్షల మందికి పైగా పాడి రైతులు పాల ఉత్పత్తి సహకార సంఘాలుగా ఏర్పడి, ప్రభుత్వం నడిపే విజయ డెయిరీకి ప్రతీ రోజు పాలు సరఫరా చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ 15 రోజులకు ఒకసారి పాడి రైతులకు బిల్లులు చెల్లించేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిల్లుల చెల్లింపు సకాలంలో జరగడం లేదని మండిపడ్డారు. 45 రోజుల పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. 45 రోజులకు గానూ దాదాపు 80 కోట్ల రూపాయలు ప్రభుత్వం పాడి రైతులకు చెల్లించాల్సి ఉంది. బ్యాంకులలో, మహిళా సంఘాలలో, వడ్డీ వ్యాపారుల దగ్గర ఇలా వివిధ మార్గాల ద్వారా అప్పు చేసి పాడి రైతులు

మిగతా 2లో..

## తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ఫెయిల్యూర్

### రైతుబంధును కొందరికే ఇచ్చారు సీఎం రేవంత్‌పై బాల్క సుమన్ ఆగ్రహం

హైదరాబాద్,ఏప్రిల్2:
రైతులందరికీ రైతుబంధు డబ్బులు ఇప్పటికీ రాలేదని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అన్నారు. మంగళవారం నాడు తెలంగాణఏ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతు బంధు కోసం గత ప్రభుత్వం ఖజానాలో ఉంచిన నగదును సీఎం రేవంత్‌రెడ్డి మింగేశారని ఆరోపించారు. రైతు బంధు నిధులు కొన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీకి, ఇంకొన్ని ఢిల్లీకి

మిగతా 2లో..



## ఖమ్మం, కరీంనగర్‌లపై వీడని ఉత్కంఠ

- ఖమ్మం విషయంలో పెరిగిన పోటీ
- కావ్యకు సీటుతో వరంగల్‌లో మారుతున్న సమీకరణాలు
- లోక్‌సభలో బిఆర్ఎస్‌తోనే మాపోటీ
- వరంగల్‌లో బిజెపికి అడ్రస్‌లేదు
- అందరినీ కలుపుకుని వెళతాను
- లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య వెల్లడి

వరంగల్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కడియం కావ్యకు కేటాయించింది. అయితే ఖమ్మం విషయంలో మాత్రం ఎలాంటి స్పష్టత రావడం లేదు. ఇక్కడ పోటీ ఎక్కువగా ఉండడం కారణంగా చెబుతున్నారు. వరంగల్‌లో కావ్యకు సీటుతో సమీకరణాలు మారుతున్నాయి. ఈ మేరకు సోమవారం రాత్రి ఏఐసీసీ అధికారిక ప్రకటన చేసింది. భారాస అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆ అవకాశాన్ని వదులుకొని తండ్రి కడియం శ్రీహరితోపాటు కాంగ్రెస్‌లో చేరిన ఆమెకు అనుకున్నట్లుగానే సీటు కేటాయించారు. దీంతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలోని 14 సీట్లకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది.

2లో..



# ఖమ్మం, కరీంనగర్‌లపై వీడని ఉత్కంఠ

న్యూఢిల్లీ,ఏప్రిల్2: ఖమ్మం స్థానంపై కాంగ్రెస్‌లోని అన్నివర్గాలూ గురిపెట్టడంతో పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయానికి రాలేకపోతోంది. ఇప్పటివరకు ఈ స్థానం కోసం వరంగల్ మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ్‌కుమార్ పోటీపడుతున్నారు. తాజాగా అదే జిల్లాకు చెందిన ఓ మీడియా సంస్థ అధిపతి కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం. దీంతో ఈ సీటుపై నెలకొన్న ఉత్కంఠ మరింత ఎక్కువైంది. సీఈసీ సమావేశానంతరం రేవంత్‌రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క.. కేసీ వేణుగోపాల్ ఇంటికివెళ్లి ఈనెల 6న తుక్కుగూడలో తలపెట్టిన కాంగ్రెస్ జనజాతర సభ సన్నాహక ఏర్పాట్లపై చర్చించారు. సభ నాటికి అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. సోమవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్లమెంటరీ పార్టీ నేత సోనియాగాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో జరిగిన కేంద్ర ఎన్నికల కమిటీ(సీఈసీ) సమావేశంలో పెండింగ్ స్థానాలపై చర్చించారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీలు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు. కమిటీ సభ్యుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇతర పనుల వల్ల హాజరుకాలేకపోయారు. వరంగల్ అభ్యర్థిపై మాత్రమే ఏకాభిప్రాయం కుదరడంతో అధికారికంగా ప్రకటించారు. మిగిలిన మూడు స్థానాలకు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పేర్లు పరిశీలనలో ఉండటంతో వాటి ప్రకటనను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ స్థానానికి ఇబ్రహీం అలీ మస్కతీ, సమీర్‌ఖాన్‌లలో ఎవరో ఒకరి పేరును ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. కరీంనగర్ అభ్యర్థిత్వం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు, తీన్మార్ మల్లన్నల మధ్య దోబూచులాడుతోంది. ఇందులో రాజేందర్‌రావుకు సిటింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల మొగ్గు కొంత ఎక్కువగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో స్థానిక సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని ఎవరో ఒకరి పేరును ఖరారు చేయొచ్చన్న అభిప్రాయం పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో తమకు బీఆర్‌ఎస్‌తోనే పోటీ అని, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పోటీలోనే లేదని, బీఆర్‌ఎస్ ఆరోపణలను పట్టించుకోమని వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ.. తనకు ఎంపీ టికెట్ రావడంపై కాంగ్రెస్‌లో ఎలాంటి అసంతృప్తి లేదని.. ఎన్నికల్లో అందరినీ కలుపుకుని వెళ్తామని స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్యం, విద్యపై దృష్టి పెడతామని, వరంగల్ సమస్యలపై పోరాడతామని కావ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను వరంగల్ అభ్యర్థిగా నిర్ణయించింది.



సోమవారం జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆమె పేరును ఖరారు చేశారు. మొత్తం నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా.. కేవలం వరంగల్‌కు మాత్రమే ఖరారు చేసి మరో 3 స్థానాలను పెండింగ్‌లో పెట్టారు. కడియం కావ్య తొలుత వరంగల్ నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎంపిక కాగా, ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు ఆ పార్టీకి ప్రతికూలంగా మారడంతో పోటీ నుంచి విరమించుకుని తండ్రితోపాటు కాంగ్రెస్‌లో చేరారు. కాగా.. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఖమ్మం నుంచి రెడ్డి వర్గానికి చెందిన నేతను ఎంపిక చేస్తే.. కరీంనగర్ నుంచి బీసీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దించే అవకాశాలున్నాయి. అయితే కరీంనగర్ నుంచి ఇప్పటివరకూ చర్చకు వచ్చిన బీసీ, రెడ్డి, వెలమ సామాజికవర్గాల నేతల పేర్లను సీఈసీ భేటీలో నేతలు తిరస్కరించినట్లు సమాచారం. దీంతో ఆ స్థానానికి బీసీ అభ్యర్థిని ఎంపిక చేసి గెలిపించే బాధ్యతను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పజెప్పాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కరీంనగర్‌కు బీసీ అభ్యర్థి ఖరారైతే.. ఖమ్మం నుంచి రెడ్డి సామాజికవర్గం నేతను అభ్యర్థిగా ఖరారు చేయడం ఖాయమని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఖమ్మం రేసు నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తన భార్య నందిని పేరును ఉపసంహరించుకున్నట్లు తెలిసింది. ఈ రీత్యా ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డినే ఖరారు చేసే అవకాశాలు లేకపోలేదని పార్టీ వర్గాలు తెలిపాయి.

# రైతులకు 45 రోజులుగా పాలబిల్లులు పెండింగ్

మొదటిపేజీ తరువాయి..

పశువులు కొనుగోలు చేశారు. అప్పుల కిస్తీలు క్రమం తప్పకుండా కట్టుకోవాల్సి ఉంది. పశువులకు దాణా, మిరాండ్రాల్ మిక్షర్, కాల్షియం, మందులు ఇతరత్రా సామగ్రి కూడా రోజూ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పాడి పశువులను పోషిస్తున్న వారంతా పేదలు, మధ్యతరగతి ప్రజలే. ఏరోజు కష్టంతో ఆ రోజు వెళ్లదీసుకుంటున్నారన్నారు హరీష్ రావు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తీసుకున్న అప్పుకు వడ్డీ కూడా కట్టలేని పరిస్థితి. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి బిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిన మాదిరిగానే ప్రతీ 15 రోజులకోసారి బిల్లులు చెల్లించాలని, పెండింగులో ఉన్న రూ.80 కోట్ల బిల్లులను మొత్తం ఒకేసారి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు మాజీ మంత్రి హరీష్ రావు.

# తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ఫెయిల్యూర్

మొదటిపేజీ తరువాయి..

కప్పం కట్టారని విమర్శించారు. ఇంత తక్కువ కాలంలోనే ఫెయిల్యూర్ అయిన ప్రభుత్వాన్ని దేశంలో ఎక్కడ చూడలేదన్నారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణిలోనే రేవంత్ ప్రభుత్వం పని చేస్తుందని మండిపడ్డారు. రైతు శ్రేయస్సును రేవంత్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. బీఆర్ఎస్ రో÷–డెక్కితే తప్పా ప్రాజెక్టుల నుంచి నీరు వదలరా? అని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను ఈ ప్రభుత్వం ఎందుకు రద్దు చేస్తోందని ప్రశ్నించారు. పేదల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా పక్కన పెట్టారన్నారు. పేదలను ఇబ్బంది పెడితే దేవుని ఆశీర్వాదం కూడా రేవంత్‌కు ఉండదన్నారు. 2014నుంచి 23వరకు ఫోన్ ట్యాపింగ్ జరిగింది అంటున్నారని చెప్పారు. అయితే అప్పటి హోం సెక్రెటరీలను, డీజీపీలను ఇతర అధికారులను అందరినీ విచారించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆ ఒక్క సామాజిక వర్గాన్ని ఎందుకు టా÷–గ్గ÷ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్ కేబినేట్‌లో అందరూ రెడ్డి అధికారులే ఉన్నారన్నారు. పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టాలని రేవంత్ అన్నారని.. మరి తమ పార్టీ నుంచి గెలిచిన వారిని ఎందుకు కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని నిలదీశారు.రేవంత్‌ను రాళ్లతో కొట్టాలా లేక వాళ్లను కొట్టాలా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి నీతి వంతుడివి అయితే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన నీతులు చెప్పడం కాదని.. రాజీనామా చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. కే. కేశవరావు 85ఏళ్ల వయస్సులో ఎందుకు పార్టీ మారారని ప్రశ్నించారు. ఆయనకు పార్టీ ఏం తక్కువ చేసిందని నిలదీశారు. దానం నాగేందర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయ లక్ష్మి పదవులకు రాజీనామా చేయాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు.

# 13న కేసీఆర్ చేవేళ్ల సభా విజయవంతం చేద్దాం

–మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

పరిగి, ఏప్రిల్ 02 : (ప్రజా జ్యోతి)

పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ఈ నేల 13 న చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు విచ్చేయచున్నారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. ఈ సభా ప్రాంగణం అంత కార్యకర్తలతో, అభిమానులతో నాయకులతో దద్దరిల్లలాని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్లలో ఫరా ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కలే యాదయ్య , బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సి సురాభి వాణి దేవితో కలిసి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిశీలించారు. ఈ భారీ బహిరంగ సభను భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త వారి వెంట అడుగులు వేయాలని కొప్పుల మహేష్ రెడ్డి పిలుపును ఇచ్చారు.



# సర్దార్ సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి):

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అందచేసిన సేవలు చిరస్మరణీయమని మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తా సమీపంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా నికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న జీవితం నేటి తరానికి ఆద ర్శనీయమన్నారు. ఆయ న చేసిన పోరాటం, సేవ లు అందరికీ స్ఫూర్తి దాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని,ఆయన జీవిత చరిత్ర భావితరాని కి తెలియ చేయాల్సిన అవశ్యకత మనందరిపై ఉందన్నారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకా ల్లో చేర్పించాలని, ఆ మహానీయుని విగ్రహంసఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ నిచ్చారు. ఆయన పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలని గౌడ కులస్తు లు అభ్యర్థించగా, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురు గేష్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, తెలంగాణ కల్లుగీత పారిశ్రామిక సంఘం నాయకులు ఐల య్య గౌడ్, మిట్టపల్లి విజయ్ గౌడ్, బండమీది కనకరాజు గౌడ్, చింతల మల్లేష్ గౌడ్, బత్తిని నరసింహా గౌడ్, చందర్ గౌడ్, పరుశురాం గౌడ్, ఆంజనే య గౌడ్, బిఆర్ఎస్ సీని యర్ నాయకులు బద్ధం పరు శురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, రావుల అంజ య్య, శ్రీనివాస్ గౌడ్, ప్రభా కర్ గౌడ్, కృష్ణ గౌడ్, ఉపేం దర్,బైరు అనిల్, సతీష్, నర్సింగ్ రావు, గణేష్ , బీజేపీ జిల్లా నాయకులు సందిళ్ళ రమేష్ గౌడ్ , గున్నాల లక్ష్మణ్ గౌడ్ , సుదర్శన్ గౌడ్, టీడీపీ నాయకులు వగ్గు చంద్ర శేఖర్ రావు,కరణం గోపి తదితరులు పాల్గొన్నారు



# మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసిన మహావీరుడు

– సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ – జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్



మెదక్ ప్రజాజ్యోతి : మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ అని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టారు.దోపిడిదారులను అంతమొందించి దొరల పాలనకు చరమగీతం పాడిన మహోత్ముడు పాపన్న గౌడ్. ఏ ఒక్క కులానికో, ఏ ఒక్క వర్గానికో కాకుండా అన్ని కులాలను కలుపుకపోయి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన అధినేత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. కొన్ని వందల సంవత్సరాల క్రితమే గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వారికి ఓ బి సి మోర్చా అద్వర్యం లో పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశి నాథ్ తో పాటు జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ ఎంఎలన్ రెడ్డి, గోవిందరాజు , మహేష్,, ఎమ్ సంగన్న , నవీన్ గౌడ్, ఎల్లం శ్యాముల్ చారీ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది డిఇఓ రాధా కిషన్






కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 2 ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని సదాశివ పల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న దేశాయిపేట మెట్టు రాములు శర్మ పదవి విరమణ వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో రాధా కిషన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా డీఈవో రాధా కిషన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని ఈ పవిత్ర వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల ను మేధావులుగా సమాజానికి పరిచయం చేసిన ఘనత ఉపాధ్యాయునిదేనని అన్నారు వృత్తిలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని అన్నారు ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ దంపతులను అతిథులు, బంధువులు మిత్రులు తోటి ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా అతిథులకు మెట్టు రాములు శర్మ మెమొంటోలను బహుకరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్యనాయక్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మెదక్ డైట్ ప్రిన్సిపాల్ రమేష్ మండలంలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గ్రామ మాజీ సర్పంచులు పాండ్ర నర్సింగరావు బోయిని వీరయ్య మాజీ విద్యా కమిటీ చైర్మన్ గోవిందుపల్లి శ్రీనివాస్ సదాశివ పల్లి గ్రామ పెద్దలు ఎగ్గేల్లి నాగరాజు, చిన్నబెండి కిష్టా గౌడ్, బోయిని జనార్దన్ చెప్పాల వెంకటయ్య, గోపాల్ గౌడ్ వెంకటయ్య అంజయ్య యువకులు మెట్టు రాములు శర్మ కుటుంబ సభ్యులు బంధువులు తోటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి వెంకట్ రెడ్డి

# ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్





నారాయణఖేడ్ ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రధాన రహదారి గుండా పోలీసులు, కేంద్ర బలగాలు డిఎస్పి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ నుండి రెహమాన్ ఫంక్షన్ హాల్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, స్వచ్ఛయుత వాతావరణంలో,ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## నల్లవాగు గురుకులాన్ని

# ఆకస్మికంగా తనికి చేసిన ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



సిర్గాపూర్ ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్)లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల, గురుకులం ఆధ్యాపకుల హాజరు పట్టికని పరిశీలించారు. విద్యార్థుల చదువు, వారి మార్కులు ఏ విధంగా ఉన్నాయని అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో తరగతి గదిలో ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏడాది పదో పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో అందిస్తున్న ఆహారం విషయమై వివరాలు అడిగారు. మౌలిక సదుపాయాలను పరిశీలించారు.

# జీర్గితండాను సందర్శించిన ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్



కంగ్టి, ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి) మండలంలోని జీర్గితండాను మంగళవారం అడిషనల్ కలెక్టర్ ఆకస్మాత్తుగా సందర్శించారు. తండాలో మిషన్ భగీరథ నీటివసతి గురించి తండా వీధుల గుండా తిరిగి తాండవాసులను అడుగగా మా తండాకు నీళు సరిగా రావడం లేదని,విద్యుత్ సౌకర్యం సరిగా లేదని అన్నారు. కాగా మిషన్ భగీరథ డిఈ, ఏఈలను తండాలో నీటి సరఫరా లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వారికి సూచించారు, లేదంటే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డిఈని ఫోన్లో ఆదేశించారు. అలాగే మన ఊరు మన బడి పథకంలో నిర్మించిన పాఠశాల గదులను పర్యవేక్షించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సంజీవరావ్, మిషన్ భగీరథ డిఈ, ఎంపీడీవో సత్యయ్య, ఎంపీఓ వినోద్, ఏపిఓ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి, తండావాసులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక



చిన్నకోడూర్ ప్రజాజ్యోతి రామునిపట్ల గ్రామంలో బాలవికాస నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు బొల్లం భానుచందర్, ఉపాధ్యక్షులు చెట్టుపల్లి భానుచందర్, కోశాధికారి పోతరాజు శంకర్, ప్రధాన కార్యదర్శి బొల్లం రవి, సహాయ కార్యదర్శి అనరాశి వెంకటేష్, బాల వికాస కమిటీ సభ్యులు. జేరిపోతుల లక్ష్మణ్ ,ఉత్కం పెంటయ్య, పంతం రాజశేఖర్, వర్కోల్ మల్లేశం ,దేవులపల్లి రాజు,ప్లాటు నిర్వాహకులు కూరపాటి నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఎల్లమ్మ కల్యాణోత్సవంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి): తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ ఆశీస్సులు దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరికీ ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలని, రైతులకు అధిక దిగుబడులు వచ్చి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వాలని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి నీ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ఉపాధ్యక్షుడు అశోక్ బాబు, తొగుట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంటా రవీందర్, మాజీ సర్పంచ్ నర్సింలు, మరియు ఎల్లారెడ్డిపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు కనికి స్వామి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బైతి స్వామి, పోశయ్య, గొరోల్ల యాదయ్య, శీగిరి కనకయ్య,చేత్రి స్వామి, వడ్ల నరసవ్వ, యెన్నం భూపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో సన్ ఫ్లవర్ కొనుగోలు చేస్తాం



**తొగుట ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)** గత వర్షాకాలంలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువగా వర్షాలు కురవడంతో ప్రస్తుత యాసంగి లో నీటి కొరత ఏర్పడిందని, 70 శాతం తక్కువగా వర్షపాతం నమోదు అయితే పదేండ్లు మంత్రిగా పని చేసిన హరీష్ రావు అవగాహన రాహిత్యంతో రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను కాంగ్రెస్ తెచ్చిన కరువుగా ప్రజలను మభ్యపెట్టాలని చూడటం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. తొగుట మార్కెట్ యార్డులో సన్ ఫ్లవర్ కొనుగోళ్ల పై నెలకొన్న ఇబ్బందులను రైతులతో చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సన్ ఫ్లవర్ కొనుగోలు చేయడానికి గన్నీ బ్యాగుల కొరత ఏర్పడటంతో మార్కెటింగ్ డి ఎం తో మాట్లాడడం జరిగిందని, రెండు మూడు రోజుల్లో బ్యాగుల అందుబాటులోకి వస్తాయని, రైతులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గతంలో సన్ ఫ్లవర్ కొనుగోల్లు చేయకుండా అప్పటి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల కు ఎలాంటి కష్టాలు రాకుండా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. రెండు రోజుల క్రితం తాను మంత్రులను కలిసి మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులో నీటిని విడుదల చేయించి రైతులకు సాగు నీటి ఇబ్బంది తొలగించాలని కోరడంతో నేడు సంబంధిత అధికారులు మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేస్తున్నారని తెలిపారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగరడమే కాంకుండా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తుక్కపూర్, తొగుట మాజీ సర్పంచ్ లు చెరుకు విజయ్ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సిద్ది శ్రీ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జక్కని బాబు.యెన్నం భూపాల్ రెడ్డి, భూస నిరంజన్ రెడ్డి.నాయకులు వెంకట్ రెడ్డి, కుంభల రవి, అన్సర్, నర్సిహ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, భారత్, తదితరుల పాల్గొన్నారు.

# పాపన్నగౌడ్ స్ఫూర్తితో శూద్ర రాజ్యాన్ని స్థాపిస్తాం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**పాపన్నగౌడ్ స్ఫూర్తితో తెలంగాణ గడ్డం మీద బిసి ఎస్సీ ఎస్టీల శూద్ర రాజ్యాన్ని స్థాపిస్తామని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి సబ్బండ కులాల స్వరాజ్యాన్ని సాధించి పాపన్న గౌడ్కు ఘనమైన నివాళి అర్పిస్తామన్నారు. అనంతరం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. భారత రాజ్యాంగ వ్యతిరేక శక్తుల్ని ఓడించండమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిస్తూ కాంగ్రెస్ బిజెపి బీ ఆర్ఎస్ పార్టీలు భారత రాజ్యాంగ వ్యతిరేక పార్టీలేనని అవి రెడ్డి వెలమ దొరల పార్టీలని ఆరోపించారు. 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల పార్టీ కేవలం ధర్మసమాజ్ పార్టీనినని తెలంగాణ వ్యాప్తంగా రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థులు బరిలోని నిలుపనున్నట్లుగా పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ లోని మెదక్ అండ్ జహీరాబాద్ పార్లమెంట్ స్థానాల్లో ధర్మసమాజ్ పార్టీ తరఫున పార్లమెంట్ ఎన్నికల్లో క్రియాశీలకంగా ప్రతి కార్యకర్తగా ప్రచారం చేయాలని సూచించారు . అగ్రకుల పార్టీలైన బీఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ కులతత్వ అవినీతి రాజకీయాలను రాబోవు ఎన్నికల్లో ప్రజా కోర్టులో ఎండగడతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10శాతం లేని అగ్రకుల వెలమ, రెడ్డి, కమ్మ కాపు రాజకీయాలకు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో చరమగీతం పాడుదామని అణగారిన వర్గాల తరఫున బరిలో నిలిచే ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి లక్ష్మణ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రవిబాబు, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ , మెదక్ ఇన్చార్జి ప్రవీణ్, సీనియర్ నాయకులు మహేందర్ సదన్ యాదగిరి చందు లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలి

**హుస్నాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** అన్ని రంగాలలో విశేష కృషి చేస్తూ త్యాగం చేస్తున్న మాదిగలను అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సీనియర్ అంబేద్కర్ నాయకులు గాదెపాక రవీందర్ డిమాండ్ చేశారు. హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో సంయుక్త కార్యదర్శిగా 2వసారి ఎన్నికైన అడ్వకేట్ జేరిపోతుల రవీందర్ కు మాదిగ జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడ్వకేటును ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల సేవలను విరివిగా వాడుకుంటున్న రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు పదవులు మాత్రం ఇతరులకు అంటగట్టడం బాధాకరమని అన్నారు. మాదిగల త్యాగాలను విస్మరించడం సరికాదని అన్నారు. ఇటీవల కాలంలో మాదిగలు న్యాయవాదులుగా విశేష కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కెర సంపత్ కుమార్, తాడూరి బాలరాజు, కండె సుధాకర్, జేరుపోతుల కిరణ్ కుమార్, కోటి దేవేందర్, పొన్నాల ఫ్రాన్సిస్, పొన్నాల వినోద్ కుమార్, ఉల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బహుజనులకు ఆదర్శప్రాయుడు సర్దార్ సర్వాయి పాపన్న

- బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కుల గణన
- రాష్ట్రంలో 17 కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం
- సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** సామాజిక ఉద్యమకారుడు బహుజనులకు ఆదర్శప్రాయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బహుజనుల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న పోరాడిన విధానం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. సమాజంలో మార్పు రావాలన్న సర్దార్ సర్వాయి పాపన్న ఆలోచనలతో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు. సామాజిక స్ఫూర్తి దాత ఉద్యమకారుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆలోచనలను వారసులుగా మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బలహీనవర్గాల మంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వే- ౦మెంతో మాకంత పేరుతో కుల గణన సర్వే చేపట్టామని, అదేవిధంగా రాష్ట్రంలో ఇప్పటికే 17 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే కాలంలో ఆర్థికంగా నిధులు సమకూర్చి సామాజికంగా, ఆర్థికంగా వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తద్వారా రాజకీయంగా ఎదిగే అవకాశం ఉంటుందని అ దిశగా బడుగు బలహీన వర్గాల మేధావులు సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంక చందు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న లావణ్య సది, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, నాయకులు అక్కు శ్రీనివాస్, మడప జయపాల్ రెడ్డి, యాదవ రెడ్డి, వెన్న రాజు, బూరుగు కృష్ణ స్వామి , పెరుమాండ్ల నర్సాగౌడ్, మైదం శెట్టి వీరన్న, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం ఉదయం పట్టణ ప్రజలతో కలిసి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి పలు కాలనీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, పున్న సది, మాజీ పట్టణ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, పెరమండ్ల నర్సాగౌడ్, బూరుగు కృష్ణస్వామి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి



**హుస్నాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరేపల్లి లో ఇటీవల మరణించిన కాశ బోయిన ప్రభాకర్ కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త భాష వేణి రాజ్ కుమార్ ఆకస్మిత మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన ఎలుకల మహేందర్ ఇటీవలే అనారోగ్యానికి గురై మృతి చెందగా మంత్రి పరామర్శించారు. అనంతరం అక్కన్నపేట మండలం గుడాటిపల్లిలో ఇటీవలే మరణించిన గిరనేని కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, బంక చందు, ఐలయ్య, చిత్తారి రవీందర్, పెరుమాండ్ల నర్సాగౌడ్, అక్కు శ్రీనివాస్, వెన్న రాజు, మడప జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి తదితరులు ఉన్నారు.

# త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, లపై స్పెషల్ డ్రైవ్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సోమవారం సిద్దిపేట పట్టణం లోని హైదరాబాద్ రోడ్ కొత్త బస్టాండ్ ఎదురుగా నెంబర్ ప్లేటు లేని వాహనాలపై నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి సంబంధిత వాహనదారులకు, కౌన్సిలింగ్ నిర్వహించారు. సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, కేసులు, విత్అౌట్ నెంబర్, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, మైనర్ డ్రైవింగ్ పై 58 కేసులు, నెంబర్ ప్లేట్ లేని 8 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉ త్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు, మరియు మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉ ంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వినయ్ సాగర్, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీగా నీలం మధు గెలవడం ఖాయం



**తొగుట ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):**లోకసభ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిద్దె సంతు రాములు అన్నారు మంగళవారం నాడు మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీఅభ్యర్థి నీలం మధు కలిసి శాలువతో సన్మానించారు వారు మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ తూచా తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేసిందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు పేదలకు ఎంతో దోహాద పడుతుందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను దృష్టి పెట్టుకొని నీలం మధును ఎంపిక చేయడం గొప్ప విషయమని అన్నారు ముదిరాజు బిడ్డ అయిన నీలం మధుని ఎంపీగా గెలిపించి సోనియమ్మకు గిఫ్ట్ గా ఇస్తాం అన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :**సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మిక్కిలినేని మనూ చౌదరి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నవాబుపేట్ ఇంచార్జ్ ఎంపీడీవోగా సూపర్డెంట్ ఎస్ అజయ్ కుమార్



**నవాబుపేట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల అభివృద్ధి అధికారిగా సూపర్డెంట్ ఎస్, అజయ్ కుమార్,సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించరు. గతంలో ఇక్కడ మండల అభివృద్ధి అధికారిగా పనిచేసిన సుమిత్రమ్మ పదవి విరమణ పొందడంతో పై అధికారులు ఇంఛార్జి ఎంపిడిఓ గా సూపర్డెంట్ అజయ్ కుమార్ ను నియమించారు.

# మాదిగలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## – ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్

**చేర్యాల ప్రజాజ్యోతి :** మాదిగలు అవసరం లేని కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగ ఓట్లు ఎలా అవసరమో చెప్పాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ ప్రశ్నించారు. మంగళవారం చేర్యాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్టం లో జనాభా ప్రతీ పదికణ ప్రకారం అత్యంత ఎక్కువ శాతం ఉన్న మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను గుర్తించి వారికి అన్ని స్థానాలలో పృధాన్యత కల్పించాలని మాదిగ సమాజానికి వెంటనే క్షమాపణ కోరాలని అన్నారు లేని పక్షంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా మాదిగలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు హక్కుతో తగిన బుద్ధి చెబుతారని అన్నారుపెద్దపల్లి , నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాలకు మాల వర్గానికి కేటాయించి ఒక్క ఎంపీ స్థానాన్ని కూడా మాదిగలకు ఇవ్వని కాంగ్రెస్ మాదిగ ద్రోహుల పార్టీగా మిగిలిపోయిందని, కేవలం పాయింట్ జిరో శాతం ఉన్న బైండ్ల కులానికి చెందిన కడియం కావ్యకు టికెట్ ఎలా ఇస్తారని మండి పడ్డారు వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని పునరాలోచించి ఖచ్చితంగా మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు కడియం శ్రీహరి మాదిగ నాయకులను ఎదగకుండా తీవ్రంగ అణచి వేశారని అన్నారు తాటికొండ రాజయ్య, అరూరి రమేష్, పసునూరి దయాకర్, రామగళ్ళ పరమేశ్వర్ ,దొమ్మటి సాంబయ్య లాంటి నాయకులను ఎదగకుండా అడ్డుకున్న చరిత్ర కడియం శ్రీహరి ది అని అన్నారు రెండు రోజులకింద కాంగ్రెస్ లో జాయిన్ అయిన కడియం కావ్య కు టికెట్ ఎలా ఇస్తారని అన్నారు కాంగ్రెస్ పార్టీ పెద్ద లు పునరాలోచించి వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మాదిగ లకు కేటాయించాలనీ డిమాండ్ చేశారు లేని పక్షం లో రాష్ట వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు..

# సైబర్ భాదితులకు మెరుగైన సేవలను అంధించేదుకు సైబర్ వారియర్స్

## – పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా సైబర్ వారియర్స్ కు నూతన ఫోన్లు సిమ్ నెంబర్లు ను మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేశారు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, అదనపు డి.జి.పి. షికాగోయల్ ఆదేశాల మేరకు ప్రతి పోలీసు స్టేషన్ లలో సైబర్ వారియర్స్ కు ప్రత్యేక ఫోన్స్, సిమ్స్ అందించడం జరిగింది. అన్నారు పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు, తద్వారా సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ సైబర్ నేరాల నియంత్రణ కోసం సైబర్ నేర బాదితులకు మెరిగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఏక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా ఈ విభాగాలు కృషి చేస్తాయని తెలిపారు. సైబర్ కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి నేరస్థులను గుర్తించటం, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ చాలెంజ్ గా తీసుకొవాలన్నారు. పోలీస్ శాఖలో నియమితులై పూర్తి స్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేసినామని తెలిపారు. సైబర్ వారియర్స్ సైబర్ ఆర్థిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ చాలెంజెస్, రిస్క్ అండ్ మేనేజ్మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్నెట్ డేటా సెంటర్, నెట్ వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైన్స్, ఐవోటీ, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్, మొబైల్ అప్లికేషన్స్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఇన్ ఈ గవర్నెన్స్, ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితరాలపై శిక్షణ ఇచ్చినామని అన్నారు. జిల్లా పరిధిలో 26 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వ్యక్తులు 1930 కి కాల్ చేసి గాని, ఎన్సిఆర్పి పోర్టల్ ద్వారా గాని ఫిర్యాదు నమోదు చేసుకున్న అనంతరం వారి యొక్క అప్లికేషన్ స్టేటస్ ను తెలుసుకోవడానికి తిరిగి 1930 కాల్ చేసిన వెంబడే తమ ఏరియా లో గల సైబర్ వారియర్ కు సులువుగా ఫోన్ కనెక్ట్ అయి తమ అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవడానికి వీలుంటుందని అన్నారు. జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ శేఖర్, సైబర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రాము, హరీష్, సైబర్ వారియర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పథకంలో కొలతలు వేయడం వెంటనే ఆపివేయాలి

– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య



**పరిగి, ఏప్రిల్ 02 : (ప్రజా జ్యోతి)** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పరిగి మండలం, మిట్టకోడూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల బృందం వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య మాట్లాడుతూ... మిట్టకోడూరు గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గత 7 వారాల నుండి ఉపాధి పనులు ఎర్రటి ఎండలో చేస్తున్న కూలి డబ్బులు మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు వారాల నుంచి డబ్బులు రాకుంటే కూలీల బ్రతుకు దెరువు సాగేదెట్ల అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వలేమో రోజు కూలి 300 రూపాయలని ప్రకటిస్తుంది, మరో వైపు కూలీలకు మాత్రం రోజుకు120 నుండి 150 రూపాయల ఉపాధి కూలీ మాత్రమే రావడం దుర్మార్గమన్నారు. ఆ డబ్బులు కూడా రెండు మూడు నెలలకు ఒకసారి రావడం జరుగుతుంది అన్నారు. ఉపాధి హామీ చట్ట ప్రకారము రెండు వారాలలో ఉపాధి కూలీ డబ్బులు రాకపోతే, తర్వాత ఎన్ని రోజులకు వచ్చినా వడ్డీతో చెల్లించాలని చట్టం చెబుతున్నది అని అన్నారు. నెలల తరబడి ఉపాధి హామీ డబ్బులు రాకపోవడం వల్ల కూలీలు కూడా పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులకు వెళ్లడానికి మొగ్గ చూపడం లేదు. ఈ రకంగా మెల్లమెల్లగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. మరోవైపు ప్రభుత్వం కొలతల పేరుతో కూలీల కడుపు కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉపాధి హామీ పథకంలో ఏ రాష్ట్రంలో లేని కొలతల పేరుతో కూలీ డబ్బులు చెల్లించడం అనేది కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. కేరళ రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు ఉపాధి రోజు కూలీ 600 రూపాయలు ఇస్తుంటే, తెలంగాణలో మాత్రం 120 నుంచి 150రూపాయలు వరకు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వము మాత్రం నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు.ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలన్నారు. కూలీలకు కొత్త గడ్డపారలు, గంపలు ఇవ్వాలని, పనిప్రదేశంలో త్రాగే నీళ్లు, నీడ సౌకర్యాలు వెంటనే కల్పించాలని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమం సంఘం నాయకులు రాంచంద్రయ్య, రాజు, పెంటయ్య, వెంకటయ్య మరియు ఉపాధి కూలీ లు పాల్గొన్నారు.

## డిహైడ్రేషన్ నివారణకు ప్రజలలో అవగాహన కల్పించాలి

– జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** డీహైడ్రేషన్ (నిర్జలీకరణ) ను నివారించడానికి తగు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్య అధికారులకు సూచించారు. రామయ్య గూడ (అనంతగిరి పల్లి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ గావించారు. అవుట్ పేషంట్ , సిబ్బంది హాజరు పట్టిక రిజిస్టర్లు, ఔషధ నిలువ గదిని కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో ప్రసవాలకు సంబంధించి ఇడిడి (ఎక్స్ పెక్టెడ్ డేటా ఆఫ్ డెలివరీ) బోర్డులో నమోదు చేసిన గర్భిణీల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... వేసవి కాలంను దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో కనీస అవసరాలు తీర్చే దిశగా మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎప్పటికీ నిల్వ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఆశ వర్కర్ , క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది దగ్గర కూడా వందకు తగ్గకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు. వేసవిలో తగిన మోతాదులో నీరు తీసుకోకపోవడం వల్ల డిహైడ్రేషన్ గురవుతారనే విషయాన్ని ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మనము త్రాగే నీరు కంటే ఎక్కువ నీటిని మన శరీరం నుండి కోల్పోయినప్పుడు డిహైడ్రేషన్ గురవుతాం అనే విషయాన్ని తెలియజేయాలని, డీహైడ్రేషన్ యొక్క సాధారణ సంకేతాలు, లక్షణాలకు సంబంధించి అదేవిధంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. డిహైడ్రేషన్ గురైన వ్యక్తులకు సత్వర వైద్య సేవలు అందించేందుకు కావలసిన మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. కలెక్టర్ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సృజన, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## మెడికల్ కళాశాలలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

– ప్రిన్సిపాల్ కే నాగమణి

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ , గౌరవ వేతనం ప్రాతిపదికన వివిధ కేటగిరీల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ కె.నాగమణి తెలిపారు. వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్ 5, అసోసియేటెడ్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 6 పోస్టులు అదే విధంగా గౌరవ వేతనం కింద సీనియర్ రెసిడెంట్ 21 ఖాళీ పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ పోస్టులకు సంబంధించి అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఏప్రిల్ 6 తేదీన ఉదయం 9 గంటలకు కళాశాల ప్రిన్సిపల్ ను సంప్రదించాల్సిందిగా ఆమె తెలిపారు. పోస్టుల వివరాలకు సంబంధించి https://gmcvikarabad.org లో ద్వారా తెలుసుకోవాల్సిందిగా ఆమె పేర్కొన్నారు.




## గ్రామాలలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న బెల్ట్ షాప్‌లు

– మద్యంకు బానిస అవుతున్న యువత

– కిరణ్ షాప్, హోటలలో, మద్యం అమ్మకాలు

– ఒక కోటర్ దగ్గర కమిషన్ 20 నుంచి 30 రూపాయలు

– పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు





**బషీరాబాద్ ఏప్రిల్02( ప్రజా జ్యోతి)** గ్రామాలలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు, గ్రామీణ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా కిరణ్ షాప్,హోటల్ లలో, జోరుగా బెల్ట్ షాపుల దందా కొనసాగుతుందని, పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు, బషీరాబాద్ మండలంలో 36 గ్రామపంచాయతీలకు బషీరాబాద్ మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్ షాపుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మద్యాన్ని తీసుకువెళ్లి, ముందుగా హోటల్, కిరణ్ షాప్, కనబడుతుంది కానీ వెనకాల మొత్తం ఉదయం 5 గంటల నుంచి తాగుడుకు బానిస అవుతున్నారు. దామర్ చెడ్, నవల్గా, ఎక్మాయి, నీళ్ల పల్లి, మైల్వార్, జీవన్గి, మంతటి, కాశింపూర్, బషీరాబాద్ మండలంలో తండాలలో, పలు గ్రామాలలో సుమారుగా ఐదు నుంచి 8 బెల్టు షాపులు, ఎటువంటి పర్మిషన్ లేకుండా టైమింగ్ లేకుండా, ఒక్కొక్క కోటర్ దగ్గర 20 రూపాయల నుంచి 30 రూపాయల వరకు అదనంగా తీసుకుంటున్నారు,రాత్రనకా పగులను అనకా మద్యం అమ్మడం జరుగుతుంది, స్థానికులు కొందరు ఆరోపిస్తున్నారు.ఎచిన్న ఫంక్షన్స్, పండగలు,జాతరలు,జరిగినఅంటే ముందుగా మద్యంతోనే ఫంక్షన్స్ జరుగుతున్నాయి, అదేవిధంగా యువత ఇష్టం వచ్చినట్లు ఎక్కడపడితే అక్కడ త్రాగడం మద్యం సీసాలు పగలగొట్టడం, ఆవులకు, ఎద్దులకు, మేకలకు, కుచ్చుకపోయిఇబ్బంది పడుతున్నాయి, దీనిపై యువత కొద్దిగా ఆలోచించుకోవాలి,బైకులపై స్పీడ్ గా వెళ్లి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి, చిన్నతనంలో తాగి ఆరోగ్యం బాగాలేక దవఖానాల పాలవుతున్నారు. పచ్చని సంసారాలలో మద్యానికి బానిసై పొద్దుగాల నుంచి త్రాగి ఎటువంటి పని చేయకుండా ఉ ండడంతో, భార్య భర్తల మధ్య గొడవలతో ఎన్నో సంసారాలు బజారు పాలు అవుతున్నాయని, త్రాగిన మత్తులో కొందరు గొడవలు జరగడంతో పోలీస్ స్టేషన్లో కేసులు వేసుకోవడం జరిగింది, బెల్ట్ షాపుల ముందు బహిరంగ కూర్చుని త్రాగి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోవడం గొడవలు సృష్టించుకోవడం జరుగుతుంది, దీనిపైన కూడా పోలీస్ అధికారులు,గ్రామాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేస్తే జలసారాయులకు భయం ఉంటుందని, కొంతమంది పెద్ద మనుషులు గ్రామాలలోఈ విధంగా అనుకుంటున్నారు. కొన్ని గ్రామపంచాయతీల్లో బెల్ట్ షాపులు బంద్ చేయాలని, గ్రామపంచాయతీ తీర్మానం చేయడం జరిగింది,కానీ కొన్ని రోజుల తర్వాత మళ్లీ తిరిగి మద్యం త్రాగే వారంతా కలిసి మళ్లీ ప్రారంభించుకోవడం జరిగింది, వైన్ షాపుల వారితో బెల్ట్ షాప్ లవారు, వారు కనుసైగలో నడు-స్తున్న రు. బెల్ట్ షాప్ ల వారు కూడా ఎక్సైజ్ వారికి కూడా మామూలు అందుతున్నాయి అని స్థానికులు అనుకుంటున్నారు, ఇప్పటికైనా గ్రామాలలో మధ్యన్ని అమ్మకం నిషేధించి యువతను, కొన్ని కుటుంబాలను, మంచి చేసినట్టు అవుతుందని,ప్రభుత్వము ఆలోచించి, ఎక్సైజ్ అధికారులు దీనిపై శ్రద్ధ వహించి తనిఖీలు చేసి గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం బెల్ట్ షాపులను అరికట్టాలని వివిధ గ్రామల ప్రజలు కోరుకుంటున్నారు.

## నేడు వికారాబాద్ కు రానున్న కేటీఆర్

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం వికారాబాద్ కు రానున్నారని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. వికారాబాద్ ఎన్నెపల్లిలోని గౌలికార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొననున్నారని అన్నారు. ఆయనతోపాటు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ లు పాల్గొననున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



# పేదలకు ఉచిత రేషన్ బియ్యం ఇచ్చాం

- అక్కడ మోడీ ఇక్కడ కొండా విజయాన్ని ఎవరు ఆపలేరు
- కానరాని కార్యకర్తల సందడి - తాండూరులో ప్రజా ఆశీర్వాద యాత్ర
- ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశా - మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**తాండూరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి:-** దేశంలోని ప్రతి పేదవాడికి ఉచిత రేషన్ బియ్యం అందించామని చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం రోజు తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో చేపట్టిన ప్రజా ఆశీర్వాదయాత్ర వివిధ గ్రామాలలో కొనసాగింది. దీంతో ఆయా గ్రామాలలో కార్యకర్తల సందడి ఏమాత్రం గా కనిపించలేదనే విమర్శలు వినిపించాయి. ఈ సందర్భంగా కరణ్ కోట్ లో ఏర్పాటు చేసిన సభలో చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..దేశంలోని నిరుపేదలందరికీ ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతుంది అన్నారు. కరోనా కష్ట కాలంలో దేశంలోని కోట్లాది మంది భారతీయులకు ఉచితంగా వ్యాక్సిన్ అందించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలో విద్యా వైద్యం కోసం బిజెపి పాలిత రాష్ట్రాలు పెద్ద మొత్తంలో నిధులను కేటాయిస్తున్నాయని చెప్పారు.. గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వైద్యాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మాయ చేశారని విమర్శించారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు యు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు రజనీకాంత్, కౌన్సిలర్ అంతారం లలిత, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యలు వినడానికి

# ఒక్కరు కూడా లేని వ్యవసాయ అధికారి కార్యాలయం



**నవాబుపేట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** వేసవి కాలంలో ప్రయాణం చేసి మండుటెండల్లో వ్యవసాయ అధికారి కార్యాలయానికి వస్తే మా యొక్క అవసరాలు తెలుసుకునే నాధుడే లేడని రైతులు అంటున్నారు. మంగళవారం నవాబుపేట్ మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయానికి మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి సమస్యలు తెలిపేందుకు వచ్చిన మా మాటలు వినడానికి ఇక్కడ ఒక్కరు కూడా లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు రాలేదని తాసిల్దార్ ఆఫీసుకు వెళ్తే వ్యవసాయాధికారి కార్యాలయంలో చెక్ చేసుకోమన్నారు అని ఇక్కడికి వస్తే అందుబాటులో ఒక్క అధికారి కూడా లేరని బాధతో ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు లేకపోవడం వల్ల ఈ ఎండలో మేము తిరగడం చాలా బాధాకరంగా ఉందని తెలిపారు. వ్యవసా కార్యాలయంలో ఒక అటెండర్ తప్ప ఏ ఒక్క అధికారి కూడా అందుబాటులో లేరన్నారు. వ్యవసాయ అధికారులు కూడా వారికి ఏమైనా ప్రత్యేకమైన పనులు ఉన్నచో మా కోసం కనీసం ఒకరినైనా అందుబాటులో ఉంచమని ప్రజలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ విత్తనాలకు సంబంధించి సమాచారం తెలుసుకుందామని వచ్చిన రైతులు నిరుత్సాహముతో తిరిగిపోతున్నామన్నారు. ఇకనుంచి అయినా అధికారులు రైతులను దృష్టిలో ఉంచుకొని కనీసం మాకు ఒక అధికారి అందుబాటులో ఉండే విధంగా చూడాలని రైతులు కోరారు.

### రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్

# డిగ్రీ కళాశాలల సమస్యల పరిష్కారానికి కృషి

- టిపిజెఎంఏ సంఘం నాయకులకు తెలిపిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్,డిగ్రీ కళాశాలల సమస్యలన్నింటినీ మేనిఫెస్టో కమిటీ తో చర్చించి ప్రభుత్వ పరంగా పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి,జాతీయ మానిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గాంధీభవన్ లోని మీటింగ్ హాల్ లో రాష్ట్ర తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల ల యాజమాన్య సంఘం( టిపిజెఎంఏ)రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన టిపిజెఎంఎ, టిపిడిఎంఎ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో టిపిసిసి మేధావుల ఫోరం చైర్మెన్ శ్యాంమొహన్,మాజీ ఎమ్మెల్సీ కమలాకర్,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్, ప్రొఫెసర్ జానయ్య, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జూనియర్ కళాశాలల సమస్యలను రాష్ట్ర టిపిజెఎంఎ అధ్యక్షులు గౌరి సతీష్,ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర టిపిడిఎంఎ అధ్యక్షులు బాలాక్రిష్ణా రెడ్డి లు సవివరంగా వివరించారు. అనంతరం సమస్యలను మంత్రి శ్రీధర్ బాబుకు నివేదించారు. విద్యారంగం గత తొమ్మిది సంవత్సరాలుగా ఎలాంటి సమీక్షలు లేకుండా విస్మరించబడిందని,ప్రజాపాలన ను అందిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం మీ సమస్యల న్నింటినీ కూలంకషంగా పరిశీలించి,మీ అందరి భాగస్వామ్యంతో సమీక్షించి పరిష్కరించేందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. సమావేశం లో టిపిజెఎంఎ రాష్ట్ర కోశాధికారి పార్థసారథి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు,జిల్లాల బాధ్యులు,వివిధ కాలాశాలల కరెస్పాండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 02 : (ప్రజా జ్యోతి)** రంజాన్ నెల పర్వదినాన్ని పురస్కరించుకొని పరిగి మైనారిటీ నాయకులు పరిగి జామ మస్జిద్ ( సయ్యద్ వాడ) లో మంగళవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మత సామరస్యానికి ఇఫ్తార్ విందు ఎంతో దోహదం చేస్తుందని, ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో కఠినమైన రోజులు పాటించి ప్రతిరోజూ ప్రార్థనలతో పాటు తరావ్వీ ప్రత్యేక నమాజ్ ఆచరించి సమస్త మానవాళికి శ్రేయస్సు కోరుతారని అన్నారు. రంజాన్ నెలలో సహనం, దానాలు ధర్మాలు చేసి నిరు పేదలు కూడ సంతోషంగా రంజాన్ జరుకునే విధంగా వారికి తమ జకాత్ ఫిత్రాలతో తోడ్పాటును ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్థ సారధి పంతులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అష్రఫ్ భాయ్, దస్తగిరి పటేల్, సయ్యద్ సర్వర్, మైనారిటీ నాయకు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పది వారాల ఉపాధి హామీ పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సిహెచ్ సత్తయ్య డిమాండ్



**దోమ,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దోమ మండలం తిమ్మాయపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల బృందం తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షుడు సిహెచ్.సత్తయ్య మాట్లాడుతూ తిమ్మాయిపల్లి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గత 10 వారాల నుండి ఉపాధి పనులు చేస్తున్న కూలి డబ్బులు మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది వారాల నుంచి డబ్బులు రాకుంటే కూలీలు ఎట్లా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలేమో రోజు కూలీ 300 రూపాయలని ప్రకటిస్తుంది. మరో వైపు కూలీలకు మాత్రం రోజుకు120 నుండి 150 రూపాయల ఉపాధి కూలీ మాత్రమే రావడం దుర్మార్గమన్నారు. కొలతల పేరుతో కూలీల కడుపు కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉపాధి హామీ పథకంలో ఏ రాష్ట్రంలో లేని కొలతలు తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు పెట్టారు అని ప్రశ్నించారు. కేరళ రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు ఉపాధి కూలీ 600 రూపాయలు ఇస్తుంటే తెలంగాణలో మాత్రం 120 నుంచి 150 రూపాయలు వరకు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వము మాత్రం నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, అందులో భాగమే ఈ ఉపాధి హామీ పథకంలో కొలతల పేరుతో కూలీలలో వేధిస్తున్నారని అన్నారు. ప్రమాద భీమా 10 లక్షలు ఇవ్వాలన్నారు. కూలీలకు కొత్త గడ్డపారలు,గంపలు ఇవ్వాలని, పనిప్రదేశంలో త్రాగే నీళ్లు,నీడ సౌకర్యాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిహెచ్ సత్తయ్య,శేఖర్,శ్రీనివాస్ మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో నూతన

# ఉత్తేజాన్ని నింపడమే ప్రధాన లక్ష్యం: వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి,కొండాపూర్,గచ్చిబౌలి,హాఫీజ్ పెట్,మాదాపూర్,మియపూర్ చందనగర్ డివిజన్ నూతన కమిటీలను నియమించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.సీనియర్ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ అధ్యక్షుల సమక్షంలో నూతన కమిటీల సభ్యులకు నియామక పత్రాల అందచేత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 7 డివిజన్లకు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది.డివిజన్ అధ్యక్షుల సమక్షంలతో పాటు దాదాపు ప్రతి డివిజన్ నుంచి 50 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ప్రకటించి అందరికీ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తల సంక్షేమం కోసం పదవి తీసుకున్నవారు పనిచేయాలని.ప్రజల మధ్యలో ఉంటూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని కోరడం జరిగింది.కష్టపడి పనిచేసే వారికి పదవులు వస్తాయని,అందరికీ గుర్తింపు ఉంటుందని అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని తెలియజేశారు. మండల కమిటీ తోపాటు అనుబంధాల సంఘాల కమిటీల నియామకం చేపట్టి త్వరలో డివిజన్ల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని మరింత ముందుకు తీసుకుపోతామని జగదీశ్వర్ గౌడ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోర్దినేటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు రాములు గౌడ్,మాజీ కౌన్సిలర్ నర్సింగ్ రావు,నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,డివిజన్ అధ్యక్షులు మహిపల్ యాదవ్,జహంగీర్,అలీ,సురేష్ నాయక్,భారత్ గౌడ్,రేణుక,మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జామీర్,ఇలియస్,వీరేందర్ గౌడ్,ప్రభకర్ రెడ్డి,నరందేర్ గౌడ్,తిరుపతి,దినేష్,రవీందర్ రెడ్డి,కాంటెస్టడ్ కార్పొరేటర్ నగేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్,సోషల్ మీడియా కోర్దినేటర్ శ్రీహరి గౌడ్,మహిళల కమిటీ అధ్యక్షులు ప్రియదర్శిని,భాగ్యలక్ష్మి,సారా ఖాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ నడుమ వీగిన అవిశ్వాసం

– సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో వీగిపోయినట్టు ప్రకటించిన ఆర్డీఓ

– ఎంపీపీగా దుమ్మగొని రవీందర్ గౌడ్ కొనసాగింపు





**ప్రజా జ్యోతి /పటాన్ చెరు** సంగారెడ్డి జిల్లా జిన్నారం ఎంపీపీ అవిశ్వాసం తీవ్ర ఉత్కంఠ నడుమ వీగిపోయింది, అవిశ్వాస తీర్మానానికి ఎంపీటీసీ సభ్యులు నిర్దేశించిన సమయానికి ఎవరు రాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు సంగారెడ్డి ఆర్డీవో వసంత కుమారి తెలిపారు, జిన్నారం మండలంలో మొత్తం 8 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 2019 సంవత్సరంలో జరిగిన మండల ప్రాదేశిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున రవీందర్ గౌడ్, ఆకుల భార్గవ్, గంగు రమేష్, జానా బాయ్, నలుగురు సభ్యులు గెలుపొందగా, బిఆర్ఎస్ పార్టీ నుండి జి వెంకటేష్ గౌడ్,స్వాతి ప్రభాకర్ రెడ్డి, లావణ్య నరేష్, బత్తుల సంతోష ఈ నలుగురు ఎంపీటీసీ సభ్యులు గెలుపొందారు, రెండు పార్టీలకు సమాన సభ్యులు ఉ ఒడడంతో ఎన్నికల అధికారి డ్రా పద్ధతి ద్వారా ఎన్నిక నిర్వహించగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వావిలాల ఎంపిటిసి దమ్మ గోని రవీందర్ గౌడ్ ఎంపీపీగా, వైస్ ఎంపీపీ ఊట్ల ఎంపీటీసీ గంగు రమేష్ ఎన్నికయ్యారు, గత సంవత్సరము డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి లావణ్య నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆకుల భార్గవ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, బిఆర్ఎస్ పార్టీలో చేరారు, బిఆర్ఎస్ పార్టీకి సంఖ్యాబలం పెరగడంతో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసం పెట్టాలని జిల్లా అధికారులకు బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు ఫిర్యాదు చేశారు,దీంతో అధికారులు ఫిబ్రవరి 26న అవిశ్వాసం ఏర్పాటు చేస్తున్నట్లు నోటీసులు జారీ చేయడంతో ఎంపీపీ రవీందర్ గౌడ్ కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు, బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు కూడా కోర్టు ను ఆశ్రయించి రవీందర్ గౌడ్ తీసుకున్న స్టేను రద్దు చేయించడంతో అవిశ్వాసం మళ్లీ అనివార్యం అయింది, జిన్నారం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రోజు జరిగే అవిశ్వాస తీర్మానానికి ఎంపీటీసీ సభ్యులందరూ హాజరుకావాలని జిల్లా అధికారులు నోటీసులు జారీ చేశారు, బిఆర్ఎస్ పార్టీ తరఫున అవిశ్వాసం పెట్టాలని ఫిర్యాదు చేసిన వైస్ ఎంపీపీ గంగు రమేష్ మళ్లీ సొంతగూటి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అవిశ్వాసం రసవత్తంగా మారింది, సునాయాసంగా ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకుంటాం అనుకున్న ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఆశలు ఆవిరి అయిపోయాయి, చేసేదేమీ లేక బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులు గైరజారయ్యారు, కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా నిర్దేశించిన సమయానికి అవిశ్వాస సమావేశనికి రాకపోవడంతో సంగారెడ్డి ఆర్డీవో వసంత కుమారి అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు తెలిపారు,

**భారీ బందోబస్తు**

జిన్నారం ఎంపీపీ అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో జిన్నారం సిఐ సుధీర్ కుమార్,ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ప్రధాన గేటు దగ్గర బందోబస్తు నిర్వహించారు,అవిశ్వాసం వీగిపోయినట్లు అధికారి ప్రకటించే వరకు బయట వ్యక్తులను ఎవరిని కూడా లోపలికి అనుమతించలేదు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు, జిన్నారం %ంఱ% విజయ రావు, హత్నూర సి సుభాష్, గుమ్మడిదల %ంఱ% మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు క్రికెట్ జట్లతో హైడ్రేషన్ పార్టనర్‌గా బిస్లేరీ

**హైదరాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** క్రికెట్ ఫీవర్ ముందుకు దూసుకెళ్ళడంలో తన వంతు పాత్ర పోషించడంలో భాగంగా ఐదు దిగ్గజ జట్లతో హైడ్రేషన్ పార్టనర్‌గా బిస్లేరీ భాగస్వామ్యం చేసుకున్నట్లు బిస్లేరీ ఇంటర్నేషనల్ సేల్స్, మార్కెటింగ్ డైరెక్టర్ తుషార్ మల్హోత్రా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తమ అధికారిక హైడ్రేషన్ పార్టనర్‌గా భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు చెప్పారు. 50 ఏళ్ళకు పైగా వారసత్వంతో బిస్లరీ హైడ్రేటెడ్ గా, ఆరోగ్యంగా ఉ ఒడటం యొక్క ప్రాముఖ్యతను చాటి చెబుతుందన్నారు. ఇది నేటి యువతతో బలంగా కనెక్ట్ అవుతుందన్నారు.

# అమెరికాలో గోల్డ్ మెడల్ సాధించిన నర్రా లక్ష్మీ సామ్రాజ్యం

– రుద్రమదేవీ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నెలకొల్పి శిక్షణ



**హైదరాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** నార్త్ అమెరికాలోని లాస్ వెగాస్ లో మార్చి 29 నుంచి 31 వరకు జరిగిన నార్త్ అమెరికన్ ఓపెన్ కరాటే ఛాంపియన్ 45-50 సం.ల షిప్ కటా నాన్ చాక్ 45-50 విభాగంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా గొట్లగట్టుకు చెందిన కరాటే గ్రాండ్ మాస్టర్ నర్రా లక్ష్మీ సామ్రాజ్యం గోల్డ్ మెడల్ సంధించినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిదంగా వీరికి శిక్షణ ఇచ్చిన గ్రాండ్ మాస్టర్ డాక్టర్ వి.రవి సైతం 60 సం.ల నాన్ చాక్ విభాగంలో గోల్డ్ మెడల్ సంధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో సుమారు 29 దేశాల నుంచి 2 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నాట్లు తెలిపారు. భారత దేశం తరపున ఈ గోల్డ్ మెడల్స్ సాధిచడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్ లో మరిన్ని టోర్నమెంట్స్ లో పాల్గొని మెడల్స్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాము ఇప్పటికే రుద్రమదేవీ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నెలకొల్పి వివిధ రంగాలకు చెందిన మహిళలకు, పోలీసులకు స్వీయ రక్షణలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా మూసాపేట్ మాజీ

# కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన ఉప్పు వేణు, పాత్రికేయ మిత్రులు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పరిధిలోని రాయల్ ఫంక్షనల్ లో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా ఉప్పు వేణు, పాత్రికేయ మిత్రులు ఆయనకు శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, కుటుంబ సభ్యులు కోరుకున్నవన్నీ ఆ భగవంతుడు నెరవేర్చాలని, రాజకీయ క్షేత్రంలో భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడు ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉ ఒడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు డి అక్బర్ బాషా, ఎస్ చంద్ర శేఖర్, తూము నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడికి పాల్పడితే సహించేది లేదు

– ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే తీసుకోవాలి

– కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో మీడియా ప్రతినిధులపై దాడిని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఖండించారు. సోమవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ బాధితులు తిప్పారపు సంపత్ తన గోడు వెల్లబోసుకునేందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమయంలో ఈటెల రాజేందర్ అనుచరులు పెద్ద ఎత్తున ప్రెస్ క్లబ్ లోకి చొరబడి సంపత్ పై దాడి చేయడంతో పాటు మీడియా సమావేశాన్ని కవర్ చేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై దాడి చేయడం బాధాకరమని బండి రమేష్ అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే జర్నలిస్టులపై దాడి చేయటం దారు-ణమన్నారు. ఇలాంటి సంఘటన భవిష్యత్తులో పునరావృతం కాకుండా బాధ్యులపై కేసులు పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని బండి రమేష్ పోలీసులను కోరారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా

# ప్రతి సమస్యకి పరిష్కారం చూపుతా

– శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం హైదరనగర్ డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీ కళ మందిర్ నందు పర్యటించి స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను ప్రజలు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన వారి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ జనకిరమరాజు, భాను ప్రసాద్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, ప్రసాద్, కృష్ణ మూర్తి, వాసు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చేవెళ్లకు తీరని అన్యాయం చేసిండు

- ఎన్నికల్లో బూత్ అధ్యక్షుల పాత్ర కీలకం
- చేవెళ్ల పార్లమెంట్ ప్రాంతం అభివృద్ధి కొరకు గడ్డం రంజిత్ రెడ్డి గెలిపించండి
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- అవకాశం ఇవ్వండి. చేవెళ్లను మరోసారి అభివృద్ధి చేసి చూపెడతా
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి





**చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రాంతానికి కెసిఆర్ తీరని అన్యాయం చేశాడని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశాన్ని చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ బీమ్ భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికలలో బూత్ అధ్యక్షుల పాత్ర కీలకమని అన్నారు. రాష్ట్రంలో 9 లక్షల కోట్ల విధ్వంసం జరిగిందని కెసిఆర్ రాష్ట్రాన్ని హైటెక్ దోపిడీ చేశాడని అన్నారు. తొందరలో కెసిఆర్ కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఫోన్ టాపింగ్ చేస్తూ రాజకీయ నాయకులు సినీ ప్రముఖులు వ్యాపారస్తులను దోచుకున్నారని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేస్తామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో నాలుగు గ్యారంటీలను అమలు చేసుకున్నామని తెలిపారు. పార్లమెంటులో మన ప్రాంత అభివృద్ధి కొరకు కొట్లాడాలంటే రంజిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. పది సంవత్సరాలు కేంద్రంలో బిజెపి పార్టీ ఉండి రంగారెడ్డి జిల్లాకు ఏం చేసింది అని ప్రశ్నించారు. రీడిజన్ పేరుతో చేవెళ్ల ప్రాణహితను మార్చి చెవెళ్ళ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం లో బూత్ ఏజెంట్లు కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కాంగ్రెస్ కుటుంబ సభ్యునిగా ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా అవకాశం ఇచ్చిన రేవంత్ కు ధన్యవాదాలు తెలిపారు. నేను పార్టీలో ఎప్పుడు గీత దాటలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీఠ వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎ ఎన్నికలు జరిగినా అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. మన పోరాటం బిజెపితోనే అన్నారు. బిజెపి అంటే మద్దతుతో పార్టీ అని కాంగ్రెస్ అంటే లౌకిక వాదం కలిగిన పార్టీ అని అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి సవాళ్లను స్వీకరిస్తూ నువ్వు ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉన్న ప్రాంతంలో ఏమి అభివృద్ధి చేశావు చెప్పాలని నేను ఐదు సంవత్సరాలలో అభివృద్ధి చేసిన కార్యక్రమాలను చెప్తానని అన్నారు. ఐదు సంవత్సరాలలో ఏ తప్పు చేయలేదని ఎక్కడ చర్చకు రమ్మన్న అక్కడికి వస్తానని కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి సవాల్ విసినాడు. బీజాపూర్ జాతీయ రహదారి కోసం నిధులు తీసుకొచ్చింది నేనే అని అన్నారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని గ్రీన్ ట్రిబ్యునల్ కేసు వల్ల కొంత ఆలస్యం జరిగిందని ఇప్పుడు అంతా సద్దుమనిందని ఎంపీ ఎన్నికల తర్వాత రహదారి పనులను ప్రారంభిస్తామన్నారు. నా దగ్గర చాలా డబ్బు ఉందని నేను డబ్బు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని మనుషులను సంపాదించుకోవడానికి వచ్చానని అలాంటి మనుషులను చేవెళ్లలో సంపాదించానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా అందరం కలిసికట్టుగా పనిచేసి ఎంపి స్థానం గెలిపించుకుందామన్నారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో గల ఆయన విగ్రహానికి రామ్మోహన్ రెడ్డి రంజిత్ రెడ్డి భీమ్ భరత్ స్థానిక నాయకులతో కలిసి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, డిసిసి మాజీ అధ్యక్షులు వెంకటస్వామి, పిసిసి ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, జోష్ణ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, బలవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకటరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, పిసిసి కార్యదర్శి పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, ఉదయ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, వివిధ మండలాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మానయ్య, వెంకటయ్య, కావలి చంద్రశేఖర్, పడాల ప్రభాకర్, శివకుమార్ గుప్తా, ఓబిసి మండల అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మద్దెల శ్రీనివాస్, మండల కార్యదర్శి గోపాల్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, పాటి దామోదర్ రెడ్డి, దవాల్ గారి శ్రీనివాస్ రెడ్డి, మొయినాబాద్ మండల ఓబిసి నాయకులు మహేందర్ ముదిరాజ్, మల్గారి మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి,మల్లేష్, పాండు యాదవ్, మైనార్టీ నాయకులు వివిధ మండలాల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా మైనంపల్లి ఎంపిక

- మైనంపల్లి నాయకత్వంలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం
- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు దేశంలోని అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్ గిరి నియోజకవర్గానికి నియమించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. మైనంపల్లి హనుమంతరావు సేవా కార్యక్రమాలతో రాజకీయాలకు ప్రవేశించి పలుమార్లు శాసనసభ్యునిగా పనిచేసి ప్రత్యేకించి యువతలో మంచి ఫాలోయింగ్ ఉన్న నేత అని అభివర్ణించారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి కి ఎంపీ ఎన్నికల ఇన్చార్జిగా నియమించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. మైనంపల్లి నాయకత్వంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాల హామీలతో ప్రజా ఆమోదం పొంది త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో 16 సీట్లు గెలుపొందడం ఖాయమన్నారు. అందులో అతిపెద్ద నియోజకవర్గమైన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీ రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో పట్నం సునీత రెడ్డి విజయానికి సైనికుడిలా పని చేయాలి
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి కార్యకర్తలందరూ కలిసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి పట్నం సునీత రెడ్డి విజయానికి కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్ లో డివిజన్ మాజీ అధ్యక్షుడు షఫీవుద్దీన్ ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని సోమవారం రాత్రి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యకర్తలు అందరూ పార్టీని సమన్వయం చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం అల్లాపూర్ లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు సేరి సతీష్ రెడ్డి, మోయినుద్దీన్, విట్టల్ రెడ్డి, రేష్మ, బర్కత్ అలీ, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభానికి వైర్లు బిగించాలని

# ఏఈ శరత్‌కు వినతిపత్రం అందించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెంబర్ 8 %దీ% బ్లాక్ లో గత ఐదు నెలల క్రితం కొత్త పోలు(స్తంభం) వేసిన సంగతి తెలిసిందే. కాగా కేబుల్ అందుబాటులో లేకపోవడంతో సకాలంలో పూర్తి కాలేదని, దాన్ని త్వరిత గతిన పూర్తి చేసి పక్కన ఉన్న స్తంభం పై లోడ్ లేకుండా చేయాలని ఏ ఈ శరత్ బాబు కు పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి వినతి పత్రం అందించారు. వెంటనే సానుకూలంగా స్పందించిన ఏఈ శరత్ బాబు త్వరిత గతిన కేబుల్ వైర్ ను బిగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకుడు ఈరెడ్డి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

– కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను పాపన్న వర్ధంతి సందర్భంగా స్మరించుకున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని గుర్తు చేశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, రాములుగౌడ్, వెంకటేష్ గౌడ్, భాస్కర్, బాలస్వామి, యాదగిరి, యం. రాజు, మల్లేష్, మోజెస్, ఎచ్.మహేష్, సంతోష్, ఉమేష్, రవీందర్, నాగరాజు, సాయి, రాధాకృష్ణ గౌడ్, శ్రీను గౌడ్, కార్తీక్ గౌడ్, వినిత్ గౌడ్, బాలస్వామి సాగర్, రాజ్యలక్ష్మి, పుట్టం దేవి, స్వప్న, నిర్మలమ్మ, బి.లక్ష్మీ, సరిత, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ

# ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీసేందుకు కృషి చేయాలి

- కథనాలతో ప్రజల్ని చైతన్యవంతం చేయాలంటే అది ఒక జర్నలిజంతోనే సాధ్యం
- మానవ మనుగడలో ప్రజలని చైతన్యం చేసేంతవరకు జర్నలిజం నిరంతరం కృషి చేయాలి
- అత్యధికంగా యువత ఉన్న దేశంలో ప్రజా చైతన్యం ఏమైపోయింది..?
- మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టులు ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీసేందుకు కృషి చేయాలని మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూ- ఐజేయూ), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏ.ఎస్.రావు నగర్ లోని డాక్టర్. హెూమీ. జే.బాబా హాలులో ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఓటు హక్కు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ సదస్సుకు గౌరవ అతిథిగా తెలుగు రాష్ట్రాల ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ వి.వి.రావు, ఆత్మీయ అతిథిగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీద బాలరాజు, దొంతుల వెంకట్రామ్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.వి.రావు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో డాక్టర్. బీ.ఆర్. అంబేద్కర్ జర్నలిస్టుల పాత్రపై ఆనాడే తెలిపారన్నారు. ప్రజా చైతన్యంకోసం పనిచేస్తున్న ప్రతీ ఒక్కరూ గొప్పవారేనన్నారు. అందులో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదన్నారు. ప్రజాస్వామ్యానికి మూలం స్వేచ్ఛను ముందుకు తీసుకెళ్లేందుకు జర్నలిస్టుల కృషి మరువలేనిదన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలమైతే దాని విలువను కాపాడటంలో ప్రజలు వెనకబడిపోయారన్నారు. ఇన్ని సంవత్సరాలైనా ఎన్నికల కమిషన్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపే ప్రక్రియ లేకపోవడం దారుణమన్నారు. మునుగోడులో ఓటుకు 5000, 10000 వెలు ఇచ్చారని, ఎలాంటి సమాజంలో ఎన్నికలు జరుగుతున్నాయో ఊహించుకుంటే భయ-ంమేస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, అత్యధికంగా యువత ఉన్న దేశంలో ప్రజా చైతన్యం ఏమైపోయిందని ప్రశ్నించారు. ఈ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన ఓటరు చైతన్యం క్షేత్రస్థాయిలో పనిచేయడంలేదన్నారు. మానవ మనుగడలో ప్రజలని చైతన్యం చేసేంతవరకు జర్నలిజం చనిపోదని నిరంతరం ప్రజల్ని చైతన్యం చేస్తూ నిబద్ధతతో వార్తా కథనాలు రాసినప్పుడే నిజమైన జర్నలిజం మనగలుగుతుందన్నారు. ఈవీఎం మూలాలు, పోలింగ్ బూతులలో సమస్యలపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈవీఎమ్ లపై ఓటరుకు, అభ్యర్థికి నమ్మకం కలగాలని తెలిపారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఇచ్చిన అమలు చేసిన హామీలు, యూటర్న్ తీసుకున్న అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేది జర్నలిస్టులు మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో అమెరికా కంటే ముందే భారతదేశం ప్రజలకు ఓటు హక్కును కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని అన్నివర్గాల ప్రజల నుండి అభిప్రాయం వస్తుందన్నారు. ఈనాడు ఎన్నికల్లో నిలబడాలంటే డబ్బైనా ఉండాలి లేదా బెదిరించడం రావాలనే చందంగా మారిందన్నారు. ఇది మారాలని నిజంగా ప్రజలకు సేవ చేసే వారే ఎన్నికల్లో పోటీ చేసే రోజులు రావాలన్నారు. విలేకరులపై, జర్నలిస్టులపై దాడులేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పొందుపరచపోయినా మీడియాది నాలుగో(ఫోర్త్ ఎస్టేట్) అంగమని అన్నారు. మీడియాను రాజ్యాంగంలో బందించకూడదని అంబేద్కర్ అన్నారని తెలిపారు. సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న, సమాజానికి సమాచారం అందించే వ్యక్తులే జర్నలిస్టులు అన్నారు. పత్రికకి కళ్ళు, చెవులు, విలేకరులన్నారు. ప్రజా ప్రయోజనాన్ని నెరవేర్చేది మీడియా అన్నారు. ఎన్నికల్లో ఖర్చుపై ఎన్నికల సంఘం విధించిన నిబంధనకు లోబడి ఎన్నికలు జరగడం లేదని అభ్యర్థులు ఎన్నికల్లో విజయం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు రాజకీయ అవినీతి అక్రమాలపై ఏదో ఒక రూపంలో వ్యక్తం చేయలేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం చేకూరుతుందన్నారు. రాబోయే కాలంలో ఎన్నికల్లో పోటీ చేయాలంటే ధనవంతులు, డబ్బున్నవారే చేస్తారని ప్రజా సేవచేయాలనే మంచివారికి అవకాశం లేదని తెలిపారు. వాట్సాప్ 2019 ఎన్నికల్లో ఎక్కువ బాగం మిస్యూజ్ చేయడానికే పనికి వచ్చిందన్నారు. ఇప్పుడు కొత్తగా ఏఐ వ్యవస్థ వచ్చిందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ వల్ల కొంత కాలం తర్వాత మీడియా కార్యాలయాల్లో డెస్కులు ఉండవని, యాంకర్లు, వాయిస్ ఓవర్ ఆర్టిస్టులు ఉండరని తెలిపారు. మనం కూడా టెక్నాలజీని అందిపుచ్చుకొని ముందుకు నడవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీయాలని కోరారు. ప్రజలు, ఓటర్లు, విద్యావంతులు, ఉపాధ్యాయులు డబ్బులు తీసుకుని ఓటు వేయడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా కె.విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమానికి ఆనాటి ఏపీయూడబ్ల్యూజే ఈనాటి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) దశాబ్దాలుగా పోరాడుతుందని తెలిపారు. నేడు పుట్టగొడుగుల్లా జర్నలిస్టు సంఘాలు పుట్టుకొస్తున్నా జర్నలిస్టుల కోసం పోరాడే విశ్వసనీయ సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమేనన్నారు. జర్నలిస్టులకు, ఇళ్ల స్థలాలు, హెల్త్ ఇన్సూరెన్స్, అక్రిడిటేషన్ కార్డులు సాధించిన ఘనత టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కు దక్కుతుందన్నారు. ఒకప్పుడు తులసి వనంలో గంజాయి మొక్కల్లాగా అక్కడక్కడ నకిలీ జర్నలిస్టులు ఉండేవారని, ఇప్పుడు గంజాయిని తులసి మొక్కలలాగా జర్నలిస్టులు తయారయ్యారన్నారు. కలుపు మొక్కలనుఏరివేసి జర్నలిస్టు విలువలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీద బాలరాజు, దొంతుల వెంకట్రాంరెడ్డిలు మాట్లాడుతూ జిల్లా జర్నలిస్టులు త్వరలోనే శుభవార్త వినబోతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, పట్టాలు, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని దీనిపై ఇప్పటికే మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి విన్నవించామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ఎన్నికల తర్వాత శుభవార్త వింటారని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించారు. నూతనంగా మీడియా అకాడమీ చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు సత్కరించుకున్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలు

- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం
- గ్రామీణ ప్రాంతాల్లో లిమ్స్ ఆసుపత్రి వైద్య సేవలు అభినందనీయం





**యాచారం, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):** ప్రజల మెరుగైన ఆరోగ్య పరిరక్షణ కోసం లిమ్స్ ఆస్పత్రి వైద్య బృందం గ్రామీణ ప్రాంతాలను ఎంచుకొని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా లిమ్స్ ఆసుపత్రి సహకారంతో మండల పరిధిలోని చింతుళ్ళలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ నాయకులు నివాళి అర్పించారు. ఉచిత వైద్య శిబిరానికి ప్రజల వద్ద నుంచి అనూహ్యమైన స్పందన లభించగా.. సాధారణ జబ్బులకు దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన ఉచిత మందులను అందజేశారని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు ఎండి డాక్టర్ విశ్వనాథ్ పలువురికి గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారని పరీక్షల నిర్ధారణ మేరకు ఉచిత మందుల పంపిణీతోపాటు ఆరోగ్య సలహాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో తమ ఆసుపత్రి వైద్య సేవల్ని మరింత విస్తరించేలా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు వైద్య బృందం పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ అధ్యక్షులు ఎంజే వినోద్, శాఖ కార్యదర్శి గోపిక శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బుగ్గరాములు, డివైఎఫ్ఐ అధ్యక్షులు రూపేందర్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు వంశీ, వికాస్ ఇక్కడ నాయకులతో పాటు వైద్య బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ కేసుల్లో ప్రమాదకర

# పెరుగుదలకు ప్రతిస్పందనగా సమీక్ష సమావేశం

- పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** సైబర్క్రైమ్ కేసుల్లో ప్రమాదకర పెరుగుదలకు ప్రతిస్పందనగా, బహుళ మోసాల రకాలు లేదా కార్యనిర్వహణ పద్ధతిలో, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చురుకైన చర్యలు చేపట్టింది. మంగళవారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోతో సమన్వయంతో, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, అవినాష్ మొహంతి, ఐపీఎస్., కె. నర్సింహ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, క్రైమ్స్, సైబరాబాద్ (ఇంఛార్జి సైబర్ క్రైమ్స్ , సైబరాబాద్) సైబరాబాద్లోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో సైబర్ క్రైమ్‌ల కోసం సైబర్ యోధులకు అంకితమైన సిమ్ కార్డ్‌లతో పాటు కొత్త మొబైల్ ఫోన్‌లను అందించడాన్ని పర్యవేక్షించారు. ఈ చొరవ 1930 నాటికి పోలీసు స్టేషన్‌లకు ప్రత్యక్ష ప్రాప్యతను అందించడం ద్వారా చట్ట అమలుకు బాధితుల యాక్సెస్‌ను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పరికరాల పంపిణీ సైబరాబాద్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది, ఇది సైబర్ సెక్యూరిటీ చర్యలను మెరుగుపరచడానికి, సైబర్క్రిమినల్ కార్యకలాపాల ద్వారా ఎదు-రవుతున్న పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అధికారులు చేసిన సమిష్టి ప్రయత్నాన్ని సూచిస్తుంది. ఈ వ్యూహాత్మక దశ పౌరులను రక్షించడానికి,సైబర్ బెదిరింపులకు త్వరిత ప్రతిస్పందన,పరిష్కారాన్ని నిర్ధారించడానికి చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీల నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలో,డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, క్రైమ్స్, సైబరాబాద్, నిర్దిష్ట ఆదేశాలతో సైబర్ యోధులను (సైబర్ క్రైమ్ పిసిలు) ఉద్దేశించి ప్రసంగించారు. టీఎస్ సి ఎస్ బి అందించిన ప్రత్యేక నంబర్ ద్వారా చేసిన కాల్‌లను స్వీకరించడం మరియు బాధ్యతతో ప్రతిస్పందించడం, ఫిర్యాదును దాఖలు చేసే ప్రక్రియ ద్వారా బాధితుడికి మార్గనిర్దేశం చేయడం సైబర్‌వారియర్‌లకు బాధ్యత వహిస్తారు. 1930 నుండి మళ్లించబడిన అన్ని స్టేటస్ కాల్‌లను స్వీకరించడానికి, పిటిషన్ స్థితిని మర్యాదపూర్వకంగా తెలియజేయడానికి సైబర్ వారియర్‌లు బాధ్యత వహిస్తారు. అదనపు సమాచారాన్ని సేకరించడానికి,సరైన మార్గదర్శకత్వం అందించడానికి ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో నేరాలను నివేదించే బాధితులను సైబర్‌వారియర్‌లు ముందుగా సంప్రదించాలి. పై కార్యక్రమంలో సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ ఏసీపీ బి.రవీందర్ రెడ్డి, సైబరాబాద్ ఏసీపీ, సీఓఈ చంద్రకాంత్,ఇన్ స్పెక్టర్లు ఎస్.రమేష్, రవి, నరేందర్ రెడ్డి,శంకర్ రెడ్డి, అజయ్, నగేష్ పాల్గొన్నారు.

# హరికథలు చెప్పే బతుకులు అగం

– లారీ ఢీకొని హరికథలు చెప్పే 70 ఏళ్ల వృద్ధుల కాళ్లు విరిగిన వైనం





**చేవెళ్ల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలో లారీ ఢీకొని హరికథలు చెప్పే 70 ఏళ్ల వృద్ధుల కాళ్లు విరిగిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ మండలంలోని ఏర్రోని గూడ గ్రామానికి చెందిన మొకుటం సోమయ్య, నర్సింలు 70 సంవత్సరాలు. హరి కథలు చెప్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పటిలాగే ఏప్రిల్ 1సోమవారం సాయంత్రం 6 గంటలకు మొకుటం నర్సింలుతో కలిసి బైక్ నెం:టీఎస్ 07జెబి 9013 పై వెళ్ళినారు. మరుసటి రోజు ఏప్రిల్ 2 మంగళవారం ఉదయం 8:40 కి ఇద్దరు చేవెళ్లనుండి షాబాద్ కు అదే ద్విచక్ర వాహనంపై వస్తుండగా అల్లవాడ గ్రామం సమీపంలో వెజిటేబుల్ నర్సరీ దాటిన తర్వాత వీరి బైకు కు వెనుక నుండి వస్తున్న లారీ నంబర్ కెఎ 56 2285 డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రతగా నడుపుతూ...బైకుకు వెనుక నుండి ఢీ కొట్టడంతో క్రింద పడిపోగా ఇద్దరికీ ఎడమ కాళ్ళకు బలమైన గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ పండారి నాథ్ తండ్రి విట్టల్ సింగ్ బీదర్ నివాసి అని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బొడ్రాయి పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి

# హాజరైన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్)మండలం బొప్పారం గ్రామంలో సోమవారం జరిగిన బొడ్రాయి పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజాలు పాల్గొన్నట్లు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొడ్రాయి పునః ప్రతిష్ఠ కోసం రూ.50116 భారీ విరాళాన్ని ప్రకటించి తోడ్పాటు అందించిన బొప్పారం వాస్తవ్యులు, మలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు బాషపంగు నాగేందర్ దంపతులకు బొడ్రాయి కమిటీ చైర్మన్ నల్లు ఉపేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. మ–ను ముందు కూడా గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని బొడ్రాయి కమిటీ వారు కోరినట్లు చెప్పారు. ఈ సందర్బంగా బాషపంగు నాగేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసం తన సహాయ సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు.

తోల్కట్ట గ్రామ పరిధిలో

# గంజాయి, గంజాయి చాక్లెట్లు భారీగా స్వాధీనం



**మొయినాబాద్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** ఇటీవల శంషాబాద్‌లో ఒక స్కూలు సమీపంలో ఉన్న ఓ దుకాణంలో విక్రయించిన చాక్లెట్లు తిని విద్యార్థులు వింత వింతగా ప్రవర్తించిన సంఘటన మరిచిపోకముందే మ–రోసారి హైదరాబాద్ శివారులోని రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో గంజాయి చాక్లెట్లు భారీగా పట్టుబడ్డాయి. ఒడిశా నుంచి గంజాయి చాక్లెట్లు తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఇందుకు సంబంధించి మొయినాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొయినాబాద్ మండల పరిధిలోని తోల్కట్ట గ్రామ పరిధిలో సర్వే నంబర్ 124 లో వ్యవసాయ భూమిలో ఉన్న ఒక రేకుల షెడ్లో కిరాయికి ఉంటున్నవ్యక్తి, ఇంకొక వ్యక్తికి గంజాయి, గంజాయితో తయారుచేసిన గంజాయి చాక్లెట్లు సరఫరా చేస్తున్నారని రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ పోలీసులకు మంగళవారం నాడు సుమారు ఉదయం 9 గంటల సమయములో సమాచారం అందుకున్నారు. వెంటనే అక్కడకు వెళ్ళి చూడగా, ఒక వ్యక్తి కవరులో నుండి ఇంకొక వ్యక్తికి పాకెట్లను ఇస్తున్నట్లు కనిపించగా అనుమానం వచ్చి, వారిని పట్టుకొని విచారించారు. ఆ విచారణలో బీహార్ రాష్ట్రంకు చెందిన సౌరబ్ కుమార్ యాదవ్ (20), హైదరాబాద్ లంగర్ హౌస్ కి చెందిన ముజ్తబా అలీ ఖాన్ అలియాస్ అతర్ అలీ ఖాన్ అలియాస్ ప్రిన్స్ ( 25 ) పేర్లు చెప్పారు. గంజాయి చాక్లెట్లు, గంజాయి సరఫరా చేసిన ఇద్దరు బిహార్ కి చెందినవారు. ఒక సంవత్సరం క్రితం మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామములో గల మాణిక్యం గారి వెల్డింగ్ షాప్లో వెల్డింగ్ పనిచేసుకుంటూ చనువెల్లి రాంచందర్ పొలంలో గల రేకుల షెడ్లో ఉంటున్నారు. అక్కడి నుండి గంజాయి, గంజాయి చాక్లెట్లు తీసుకొని వచ్చి ఇక్కడ అవసరం ఉన్న వ్యక్తులకు అమ్ముతుండగా రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకొని మొయినాబాద్ పోలీసులకు అప్పగించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, గంజాయి చాక్లెట్లు, నిందితులను పిఎస్ కు తీసుకొని రావడం జరిగింది. ఈ ఫిర్యాదు మేరకు ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మొయినాబాద్ పోలీసులు తెలిపారు.

# కరువుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవాలి

– మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

– అదనపు కలెక్టర్‌కు వినతి అందజేసిన ఎమ్మెల్యేలు

– ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

– వందరోజుల పాలనలో తాగు, సాగునీటికి ప్రజల ఇబ్బందులు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** తీవ్ర వర్షా భావ పరిస్థితుల వల్ల కరువుతో అల్లాడుతున్న తెలంగాణ ప్రాంత రైతులను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించాలని మాజీ విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కరువుపిడిత రైతాంగాన్ని ఆదుకోవాలని ఆమె జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నాయకులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి వినతి అందజేశారు. అనంతరం సబితారెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని బోర్ల కింద జిల్లాలో సాగుచేసిన పంటల్లో 50 శాతానికి పైగా ఎండిపోయాయని చెప్పారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో సాగు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు దాపురించడం శోచనీయమన్నారు. పాలకులు కనీసం రైతులకు ధైర్యం చెప్పే ఆలోచన కూడా రాకపోవడం సిగ్గుచేటు అని ఆమె విమర్శించారు. ఎండిన పంటలకు వెంటనే ఎకరాకు రూ .25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు వెంటనే కొనుగోలు కేంద్రాలను తెరిచి పండించిన కొద్దిపాటి పంటలకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించి కొనాలని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు నెలలు దాటినా దాని ఊసెత్తకపోవడమేమిటని నిలదీశారు. కెసిఆర్ ప్రభుత్వం ఎకరాకు పదివేలు రైతుబంధు రైతులకు సకాలంలో అందజేసిందని ఆమె గుర్తు చేశారు. కెసిఆర్ రైతు ఉద్యమం ప్రారంభించడంతో పాలకుల వెన్నులో వణుకు మొదలయ్యిందని వెంటనే రైతులను ఆదుకోకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం అవుతుందని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, టి ప్రకాష్ గౌడ్, ఆర్కెపూడి గాంధీ, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మాట్లాడుతూ .. కెసిఆర్ మీద కోపంతో కాళేశ్వరం, పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులను మూలన పడేయాలని ఆలోచించడం దుర్మార్గమని విమర్శించారు. ఎండలు మరింతగా ముదురుతున్నాయని ఎండిన పంటలకు పరిహారం, పండిన పంటలకు బోనస్ పశుగ్రాసం, సాగు, తాగు నీటి అవసరాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, ఎంపిపి కృపేష్, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హెచ్‌బీఎల్ పరిశ్రమలో కార్మికుడి అనుమానాస్పద మృతి..?

– బయటకు పొక్కని సమాచారం

– కుటుంబ సభ్యులను పిలిచి శవాన్ని అప్పగించి పంజాబ్‌కు తరలింపు

**నందిగామ, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం హెచ్.బి.ఎల్ (హైదరాబాద్ బ్యాటరీ లిమిటెడ్) పరిశ్రమలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఓ కార్మికుడి శవాన్ని పరిశ్రమ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా మృతుని స్వరాష్ట్రానికి తరలించినట్లు సమాచారం. పరిశ్రమలో పనిచేస్తున్న దీప్ సింగ్ అనే కార్మికుడు పంజాబ్ రాష్ట్రానికి చెందినవాడు. హెచ్.బి.ఎల్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్నాడు.. అయితే ఏం జరిగిందో తెలియదు కానీ పరిశ్రమలో పనిచేస్తుండగా అపస్మారక స్థితికి చేరుకోగా దీప్ సింగ్ ను చికిత్స కోసం శంషాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మళ్లీ ఏం జరిగిందో తెలియదు కానీ దీప్ సింగ్ శవాన్ని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీప్ సింగ్ కుటుంబ సభ్యులను పరిశ్రమ యాజమాన్యం వెతికి మరి తీసుకోవచ్చి వారికి శవాన్ని అప్పజెప్పి గుట్టుచప్పుడు కాకుండా మూడో కంటికి తెలియకుండా శవాన్ని పంజాబ్ తరలించారు. ఈ వ్యవహారంపై పోలీసులకు కూడా పక్క సమాచారం ఉందా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది.

## మహబుబ్ నగర్ జిల్లా చైర్మన్

## తిరుపతి అధ్యక్షతన జిల్లా కేంద్రంలో విస్తృత స్థాయి సమావేశం

– ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు

పవన్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నేత వెంకటేష్ చంద్ర కుమార్ గౌడ్




**రాజాపూర్ ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి ):–** పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జిల్లా %వాదీజ% ఛైర్మెన్ తిరుపతి గారు నియోజకవర్గ ల,మండలాల మరియు గ్రామంలో %శీఎ%% అధ్యక్షులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి %శీఎ%% నాయకులకు ఎన్నికల పట్ల దిశ నిర్దేశం చేశారు. సమావేశం లో పాల్గొన్న నాయకులు అందరూ కూడా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి గారిని భారీ మెజార్టీ తో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కేంద్రం లో రాహుల్ గాంధీ గారు ప్రధాన మంత్రి కావడం మన అందరి ఆశయం దానికి అనుగుణంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలి అని అన్నారు.

# మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి

– మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం

– కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు



**చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** మాదిగల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి అని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగళ్ల ప్రవీణ్ అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని,రేవంత్ రెడ్డి మాలలకు భయపడి తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు.దళితుల్లో 20% గళ్ళ మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లో ఐదు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశాడని అన్నారు.మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగిన అని,నా సొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంట ఉన్నరని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు.ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు

– ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్



**యాచారం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలో వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను గుట్టుచప్పుడు కాకుండా అమ్మడం కొనడం జరుగుతుందని మండల ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ అన్నారు. మొండిగౌరెల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 127 లలో కొంతమంది భూకబ్జాదారులు 11 ఎకరాలను కబ్జా చేసి యాచారం గ్రామానికి చెందిన సర్వే నెంబర్ వేసి 8 ఎకరాలను అమ్మడం జరిగిందన్నారు. మిగిలిన 3 ఎకరాల భూమిని 58,59 జీవో కింద నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. నల్లవెల్లి గ్రామ రెవిన్యూ, మాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 567 లో ఉన్నటువంటి భూమిని గ్రామపంచాయతీ పాలకులను ప్రసన్నం చేసుకుని ఇల్లు కట్టకుండానే ఇంటినంబర్లు పొంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ఈ విషయం అధికారులకు తెలిసి జరుగుతుందా ? తెలియక జరుగుతుందా ?ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన ప్రభుత్వ అధికారులే భూకబ్జాదారులకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వ భూముల అమ్మకాలు కొనుగోలు వ్యవహారంలో చేతివాటం చూపిస్తున్న ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ప్రజాప్రతినిధులే ప్రభుత్వ భూమినే కబ్జా చేస్తుంటే ఎవరికీ చెప్పాలో తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరగాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు.

# కుక్కల దాడిలో నెమలి మృతి..

ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన పోలీసు అధికారులు

**మానవపాడు, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 02** కుక్కల దాడిలో జాతీయ పక్షి నెమలి మృత్యువాత పడినఘటన మానవపాడు మండల పరిధిలోని మంగళవారం చేన్నిపాడు లో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై చంద్రకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... అటవీ ప్రాంతం నుండి గ్రామ పరిసరాల్లో ఆహారం కోసం నెమలి వచ్చినట్లు తెలియజేసారు. మండలం లోని చెన్నిపాడు గ్రామ శివారు లో అటవీ ప్రాంతం నుండి నెమలి గ్రామంలోకి ప్రవేశించింది. ప్రవేశించిన వెంటనే ఆ నెమలిని కుక్కలు చూడటంతో వెంటనే నెమలిపై దాడి చేశాయి ఆ ఘటనలో నెమలి మృతి చెందింనది అని గ్రామస్తులు తెలియజేసారు. ఈ సమాచారం చెన్నిపాడు గ్రామస్తులు స్థానిక ఎస్సై చంద్రకాంత్ కు సమాచారం ఇచ్చారు. సమాచారం ఇచ్చిన వెంటనే ఎస్సై స్పందించి గ్రామానికి పోలీసులను పంపించి కుక్కల దాడిలో మృతి చెందిన నెమలిని వెటర్నీ హాస్పిటల్ కు అధికారులు తీసుకుని వచ్చారు.ఎస్సై అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి, వారు వెంటనే వెటర్నీ హాస్పిటల్ కు చేరుకొని పారెస్టు అధికారులు నెమలి కళేబరానికి వైద్య పరీక్షలు నిర్వహించి ఖననం చేస్తామని అటవీ శాఖ అధికారి కీర్తి తెలిపారు.



# నందిగామలో ఇఫ్తార్ విందు..!



**నందిగామ, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి)** నందిగామ మండల కేంద్రంలో మైనారిటీ సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లి కుమార్ గౌడ్, మైనార్టీ నేత అబ్దుల్, రాంరెడ్డి, బల్రాజ్, కృష్ణ గౌడ్, అంజయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**దోమ,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ని జామియా మస్జిద్ లో బొంపల్లి ఎంపీటీసీ రాగాపురం రాములు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లిం మైనార్టీ సోదరులకు పండ్లు ఫలాలు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముస్లిం సోదరులు ముస్లిం గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముస్లిం సోదరులు ముస్లిం గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు హజరైన కేటీఆర్





**మల్కాజిగిరి,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి):** రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు మల్కాజిగిరి లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు నిచ్చారు.నేరేడ్ మెట్ జీకె ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ హాజరై నారు. ఆయనతో పాటు మాజీ హోంమంత్రి, ఎమ్మెల్సీ మహమూద్ అలీ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి, బిఆర్ఎస్ మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ తో పాటు బీఆర్ ఎస్ కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉపవాస ధీక్ష బూనిన ముస్లీంలకు కేటీఆర్ పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందునివ్వడం ఆనవాయతీగా వస్తోం దన్నారు.ఇఫ్తార్ విందు మత సామరస్యతను మరింత పెంచుతుం దన్నారు. హిందూ ముస్లిం ల మధ్య ఐక్యత, మైత్రి ని ప్రతిబింబిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్, గౌతంనగర్ డివిజన్ ల కార్పొరేటర్లు కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునిత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ ఏకె మురు గేష్, మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు, స్థానిక ముస్లీంలు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మౌలాలి, ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి):** గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ ఎస్ సీనియర్ నేత 'ఎండి అలీ'ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం సర్దార్ పటేల్ నగర్ లోని అలీ నివాసానికి వచ్చి ఆయన ఆరోగ్యం గురించి, తీసు కుంటున్న వైద్య చికిత్స సంబంధిత వివరాలను 'ఎమ్మెల్యే' అడిగి తెలుసు కున్నారు. మెరుగైన వైద్య చికిత్స తీసుకోవాలని, 'అలీ' ఆరోగ్యం మెరుగు పడి త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని, కష్టాల్లో ఉన్న ప్రతి బీఆర్ ఎస్ నాయకుడుకి పార్టీ, తామంతా అన్ని విధాలు గా అండగా ఉంటామని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు. 'అలీ' ని పరామర్శించిన వారిలో మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీశ్ గౌడ్, సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్, రఫిక్,సతీష్, విజయ్ తదితరులు ఉన్నారు.